నేటి దినపత్రిక
సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం | 09 అక్టోబర్ 2024 | పేజీలు 8

# దోచుకోవడంలో సోమిరెడ్డి దిట్ట




- ఎస్సీ నాయకులు అడపాల ఏడుకొండలు
- సర్వేపల్లిలో సర్వం దోచేస్తూ.. ప్రశ్నించిన వారిపై ఆరోపణలు చేయడం అన్యాయం
- సోమిరెడ్డికి సిగ్గు, శరం ఉంటే ఆరోపణలు చేయడం కాదు.. అవినీతిపై విచారణకు సిద్ధమా !
- సహజ వనరుల దోపిడీలో సోమిరెడ్డి ఆరితేరాడు
- సోమిరెడ్డి పుణ్యమా అంటూ సర్వేపల్లిలో ఎక్కడికి వెళ్లినా. తాటి చెట్టు లోతు గుంతలు దర్శనమిస్తున్నాయి

*నెల్లూరు, మేజర్‌న్యూస్ :*

సర్వేపల్లి మొత్తాన్ని దోచుకోవడంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దిట్ట అని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అడపాల ఏడు కొండలు విమర్శించారు. మంగళవారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అడపాల ఏడుకొండలుతోపాటు, ఎస్సీ నాయకులు చీమకుర్తి నరసయ్య, మందా కృష్ణ, రఘు, శివ, సుబ్బారాయుడు, ఆనంద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమిరెడ్డి సర్వేపల్లిని దోచుకునేందుకే ఎన్నికల్లో పోటీ చేసి, గెలిచినట్లున్నాడన్నారు. సోమిరెడ్డి సూరాయపాళెం ఇసుక రీచ్‌లో 100 కోట్లు దోచుకోవడానికి స్కెచ్ వేసిన మాట వాస్తవం అన్నారు. సోమిరెడ్డి కూడా అప్పుడే వంద కోట్లు ఎక్కడ వచ్చాయని అడుగుతున్నాడు తప్ప, దోచుకోవడానికి స్కెచ్ వేయలేదని చెప్పడం లేదన్నారు. సోమిరెడ్డి నిరుపేద దళితులకు ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టు ఇవ్వడానికి డబ్బులు డిమాండ్ చేయడం దుర్మార్గం అన్నారు. సోమిరెడ్డి అవినీతి పుణ్యమా.. అని సర్వేపల్లిలో ఇసుక, మట్టి, గ్రావెల్ రేయింబవళ్లు అక్రమంగా వేల ట్రిప్పులు తరలిపోతుందన్నారు. సోమిరెడ్డి ఇప్పటికే ఇసుక గ్రావెల్ మట్టి అక్రమంగా తరలించి, రూ.కోట్లు గడించాడన్నారు. ఏపీ జెన్కో నుండి ప్రతినిత్యం ఫ్లైయాష్‌ను అక్రమంగా తరలిస్తూ, కొట్లాది రూపాయలు దిగమింగుతున్నాడని ఆరోపించారు. సోమిరెడ్డి ఉద్యోగుల బదిలీల పేరిట, నియామకాల పేరిట అమాయకుల నుండి డబ్బులు నిలబెట్టి వసూలు చేస్తున్నాడన్నారు. ఆయన ధన దాహానికి పామాయిల్ కంపెనీల నుండి ఆయిల్ రవాణా చేసే ట్యాంకర్ల యజమానులు విలవిలలాడుతున్నారని పేర్కొన్నారు. లేఔట్‌లో యజమానులపై కేసులు నమోదు చేయించి, బెదిరించి,

-మిగతా 2లో

## ప్రమాదాల నివారణే లక్ష్యంగా..

# రోడ్డు భద్రతా చర్యలు సకాలంలో చేపట్టాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా.. అవసరమైన రోడ్డు భద్రత చర్యలు సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డీటీసీ చందర్ వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాలను అన్ని కళాశాలలు, హైస్కూల్‌లలో చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. గత సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తీసుకున్న పలు నిర్ణయాలను అమలు చేయగా, మరికొన్ని పెండింగ్‌లో ఉన్నట్లు డీటీసీ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను తప్పకుండా అమలు చేసిన తరువాత యాక్షన్ టెకన్ రిపోర్టుతో మీటింగ్‌కు హాజరుకావాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా చర్యలు చేపట్టాలని, హైవే ఎంట్రన్స్, ఎగ్జిట్స్ పాయింట్ల వద్ద ముమ్మరంగా తనిఖీలు చేపట్టి వాహన దారులు హెల్మెట్లు ధరించేలా చూడాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే

-మిగతా 2లో

## మేము మీలాంటి

# ప్రభుత్వ ఉద్యోగులమే

### సచివాలయ సిబ్బంది



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** విజయనగరం కమిషనర్ నల్లనయ్య సచివాలయ ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ అసోసియేషన్ గ్రామ, వార్డు సచివాలయం ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఏపీ జేఏసీ అమరావతి అసోసియేషన్ ఖండించారు. మంగళవారం నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సేవా దృక్పథంతో పని చేస్తున్న సచివాలయ ఉద్యోగులపై ఇలాంటి అసభ్యకర పదజాలం వాడుతూ.. వారి యొక్క గౌరవ మర్యాదలు ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా వారు మాట్లాడిన తీరు ప్రతి సచివాలయ ఉద్యోగిని కూడా కల్చివేసిందన్నారు. ఈ సందర్భంగా అధికారులను మంగళవారం ఏపీ శ్వాస మూడు వినయపూర్వక అభ్యర్థనలను చేశారు. పని చేసే ప్రదేశా లలో తోటి ఉద్యోగులను

-మిగతా 2లో

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు

# చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**



జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులు ఆదేశించారు. మంగళవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఆయన ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల్లో, షాపుల్లో పనిచేసే బాల కార్మికులను గుర్తించాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలోని పరిశ్రమల్లో, షాప్స్‌పై ప్రతినెల తనిఖీలు నిర్వహించి పరిశ్రమల షాపుల యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. పరిశ్రమల్లో షాపుల్లో బాలికల బాల కార్మికుల పనిచేస్తున్నట్లు గుర్తించినట్లయితే సంబంధిత అధికారులు యజమానులకుభారీ స్థాయిలో అపరాధ రుసుములు విధించాలని ఆయన అధికారులు సూచించారు. పరిశ్రమల్లో గుర్తించిన బాల కార్మికులను వారిని శిశు గృహాలకు చేర్చాలని ఆయన తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, బడి మానిన పిల్లల వివరాలను తీసుకొని స్వయంగా తనిఖీలు చేపట్టాలని ఆయన సూచించారు. జిల్లాలో స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన సర్వేలో ఉన్న బాల కార్మికుల వివరా లను తనిఖీలు చేపట్టాలని ఆయన అన్నారు.

సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, జిల్లా విద్యా శాఖ అధికారి రామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకటేశ్వరరావు, మహిళ శిశు సంక్షేమ శాఖ డీసీపీఓలు సమత, సుమతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కవిత రెడ్డి, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ చట్ట సవరణలకు ప్రభుత్వ మద్దతు

# ఉపసంహరించుకోవాలి

### ఆవాజ్ వ్యవస్థాపకులు ఎంఏ గఫూర్



2లో

# పార్వతమ్మ చిత్రపటానికి నివాళి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : దివంగత మాగుంట పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో స్వర్గస్తులైన విషయం తెలిసిందే. మంగళవారం వారి స్వగృహంలో మాజీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావుతో కలిసి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి.. పార్వతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వక్ఫ్ చట్ట సవరణలకు ప్రభుత్వ మద్దతు ఉపసంహరించుకోవాలి

- అందరినీ కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతాం
- మాజీ ఎమ్మెల్యే, ఆవాజ్ వ్యవస్థాపకులు ఎంఏ గఫూర్




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వక్ఫ్ చట్ట సవరణలకు రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం మద్దతు ఉపసంహరించుకోవాలని మాజీ ఎమ్మెల్యే, ఆవాజ్ వ్యవస్థాపకులు ఎంఏ గఫూర్ అన్నారు. ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వక్ఫ్ చట్ట సవరణలు వాటి పరిణామాలు అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సు ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి అధికారంలోకి మైనారిటీలపై అనేక రకాలుగా దాడులు చేస్తుందన్నారు. తినే తిండి మీద దాడి, కట్టు కునే బట్ట మీద దాడి ఇలా ప్రతి విషయంలోనూ కేంద్రం దాడులు చేస్తుందన్నారు. మైనారిటీల సంక్షేమాన్ని ఏనాడు కట్టుబడి లేదన్నారు. మైనారిటీ సంక్షేమం కోసం నేడు వక్ఫ్ చట్ట సవరణలు అని చెప్పి నాటకాలు అడుతున్నారు. వక్ఫ్ చట్ట సవరణలకు మద్దతు గా రాష్ట్రం నుంచి కూటమి కూడా మద్దతు తెలపడం దురదృష్టకరమన్నారు. అందువలన రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఉపసంహరించుకోవాలని లేదంటే మైనారిటీలకు ద్రోహం చేసినవారవుతారన్నారు. వక్ఫ్ చట్ట సవరణలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఆవాజ్ పోరాటం చేస్తుందన్నారు. వెల్ఫేర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎంఎ సుభహాన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను తమ ఆధీనంలో ఉంచుకునేందుకు, బడా బాబులకు ఇచ్చేందుకు వక్ఫ్ చట్టాలను మార్చాలని అనుకుంటుందని ఇది సమంజసం కాదన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడుకోవడం కోసం అన్ని పార్టీలను కలుపుకొని రాబోయే రోజుల్లో పోరాటాలు చేస్తామన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ మాట్లాడుతూ జిల్లాలో అనేక సార్లు అన్యాక్రాంతమవుతున్న వక్ఫ్ భూముల కాపాడేందుకు పోరాటాలు చేశామని ఇకపై కూడా వాటిని రక్షించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా జిల్లా కమిటీ సభ్యులు, లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శి రావుల నియామకం హర్షణీయం

## మాజీ ఎంపీటీసీ కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** కృష్ణపట్నం గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా రావుల వెంకటేశ్వర్లును ప్రభుత్వం నియమించడం హర్షనీయమని కృష్ణపట్నం అధికార పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ అన్నారు. మంగళవారం ఆయన **'మేజర్‌న్యూస్'**తో మాట్లాడారు. దోపిడి, అవినీతి, అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న పంచాయతీకి సమర్ధవంతమైన పంచాయతీ కార్యదర్శిని నియామకం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. పంటపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేసిన రావుల మంచి పేరు సంపాదించారని, అదేవిధంగా అక్కడ గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ప్రభుత్వ నిధులు ప్రణాళిక బద్ధంగా ఖర్చు పెట్టారని, అదే రీతిలో కృష్ణపట్నం గ్రామ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకురావాలని కారంచేటి అన్నారు. పరిపాలన వ్యవస్థలో తమవంతు సహకారం ఇస్తామన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి నియామకంలో మంచి నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా.. రోడ్డు భద్రతా చర్యలు సకాలంలో చేపట్టాలి



*(మొదటి పేజీ తరువాయి)*

వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్స్ పాయింట్లు వద్ద సైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రముఖ కూడళ్ల వద్ద హోర్డింగ్‌లు, బ్యానర్లు లేకుండా చూడాలని, ఎవరైనా ఏర్పాటు చేస్తే వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లలో అవసరమైనచోట వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అన్నిచోట్లా లైట్లు తప్పకుండా పనిచేసేలా చూడాలన్నారు. ఈ సంవత్సరం ఇప్పటి వరకు 350 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, ప్రమాదాలకు కారణాలను క్షుణ్ణంగా తెలుసుకుని భవిష్యత్‌లో ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని రోడ్డుభద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అధిక లోడుతో వెళుతున్న ఆటోలను కట్టడి చేయాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఆటోల్లో తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు – తడ జాతీయ రహదారిపై నిర్మిస్తున్న 6 లైన్ల రహదారికి అనుసంధానంగా సర్వీసు రోడ్లను కూడా ప్రతిపాదించాలని నేషనల్ హైవే అధికారులకు సూచించారు. వాహనదారులు విశ్రాంతి తీసుకునేలా హైవేపై ఎంపిక చేసిన ప్రదేశాల్లో 5 నుంచి 10 ఎకరాల స్థలంలో పెట్రోలు బంకు, డ్రైవర్ల విశ్రాంతి గదులు, హోటళ్లు, పార్కింగ్ (వే సైడ్ అమినిటీస్) మొదలైన సౌకర్యాలు అన్ని ఒకేచోట కల్పించేలా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గత సమావేశంలో ఎంపిక చేసిన ప్రదేశాల్లో సీసీ కెమెరాలను త్వరగా ఏర్పాటు చేసి పోలీసు, మున్సిపల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ-డార్ ఆన్‌లైన్ సిస్టంలో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని, అన్ని హాస్పిటల్స్‌లో ఇందులో నమోదయ్యేలా చూడాలని డిఎంఅండ్‌హెచ్‌వోకు సూచించారు. ఈ డేటా ఆధారంగా ఏ ప్రదేశంలో ఎక్కడ ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయో తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కాపాడిన వారికి గుడ్ సమ్మరిటన్ అవార్డులు అందించాలని, ఆగస్టు 15, జనవరి 26 వేడుకల్లో కూడా వారిని సత్కరించేలా ప్రతిపాదించాలని సూచించారు. ఇటీవల గవర్నర్ పర్యటన సందర్భంగా తొలగించిన స్పీడ్ బ్రేకర్లు మళ్లీ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్‌బి అధికారులకు సూచించారు. నగరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేసేందుకు పార్కింగ్ ప్రదేశాలను ఎంపిక చేయాలని సిటీ ప్లానర్‌కు సూచించారు. సమావేశంలో డీటీసీ చందర్, ఆర్టీవోలు శ్రీచందన, సుధాకర్‌రెడ్డి, నాగలక్ష్మి, డీఎస్పీ శ్రీనివాసరావు, ఎన్‌హెచ్ అధికారులు విద్యాసాగర్, సుడాన్‌సు, డిఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, ఆర్‌అండ్‌బి ఎస్‌ఈ గంగాధర్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కొండా శేఖర్‌రెడ్డి, ఒమ్మిన సతీష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోచుకోవడంలో సోమిరెడ్డి దిట్ట

*(మొదటి పేజీ తరువాయి)*

బలవంతపు వసూళ్లకు పూనుకున్నాడని, లిక్కర్ షాపుల కేటాయింపులో బిజీబిజీగా ఉన్నాడన్నారు. సోమిరెడ్డి అవినీతి చాన్తాడు అంతా పొడవునా తయారైందని, నీపై సిబిఐ విచారణ సిద్ధమా ! అని అడిగితే, సమాధానం చెప్పకుండా పారిపోతున్నాడన్నారు. సోమిరెడ్డి అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయమంటే చేయకుండా పలాయనం చిత్తగిస్తున్నాడని, సోమిరెడ్డి అవినీతిని ప్రశ్నిస్తే, ఎవరెవరి చేతనో ప్రెస్‌మీట్‌లు పెట్టించి, మాపై లేనిపోని ఆరోపణలు చేయిస్తున్నాడన్నారు. ఆయన అవినీతిని ప్రశ్నించి తీరుతాం తప్ప, అతని ఉడుత బెదిరింపులకు భయపడే వాళ్ళం కాదన్నారు. సోమిరెడ్డి అవినీతిని ప్రశ్నించి తీరుతామని, ఆయన కబంధ హస్తాల నుంచి సర్వేపల్లిని, సర్వేపల్లి ప్రజలను కాపాడుకుంటామని తెలిపారు.

## మేము మీలాంటి ప్రభుత్వ ఉద్యోగులమే

*(మొదటి పేజీ తరువాయి)*

గౌరవంతో మర్యాదతో సంబో ధిస్తూ పని చేసినట్లయితే మరింత ఉత్సాహంగా పని చేసే అవకాశం ఉంటుందన్నారు. ర్యాంకులు, టార్గెట్లు పేరుతో సచివాలయ ఉద్యోగులను మానసిక ఒత్తిడికి నెట్టివేస్తున్న తీరు చాలా బాధాకరమని తెలిపారు. దీనివల్ల ఎంత మంది ఆరోగ్య సమస్యలు, తొందరపాటులో యాక్సిడెంట్లు జరిగే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో అప్స్వాస్ జనరల్ సెక్రటరీ చైతన్య అట్లూరి, ఏపీ ఈసీ మెంబెర్స్ పాండురంగా బెల్లం కొండ, మట్లే బాలరాజు, దారా సురేశ్‌బాబు, ఝాన్సీ లక్ష్మి, రమేష్, మల్లికార్జున, ఖలీద్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జిపై దాడులు - విటులు, సెక్స్ వర్కర్ల అరెస్టు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని రామ లింగాపురం బ్రిడ్జి వద్ద ఉన్న సాయి ప్రియ లాడ్జిలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. లాడ్జిలో గత కొంతకాలంగా పేకాట, వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో బాలాజీనగర్ సిఐ సాంబ శివరావు తన సిబ్బందితో లాడ్జిపై దాడులు నిర్వహిం చారు. కొంతమంది విటులు, సెక్స్ వర్కర్లతోపాటు విద్యార్థులు కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తర లించారు. లాడ్జి యజమానిపై కూడా కేసు నమోదు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## పోగొట్టుకున్న నెక్లెస్.. బాధితురాలికి అందించిన పోలీసులు



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో పోగొట్టుకున్నట్లు నెక్లెస్‌ను చిన్నబజార్ సీఐ కోటేశ్వరరావు బాధిత మహిళకు అందించారు. వెంటనే క్రైం పార్టీ సిబ్బంది సాంకేతికత ఆధారంగా శోధించి, ముద్దాయిని గుర్తించి, చాకచక్యంగా పట్టణంలో అతని ఆచూకీ కనుగొని నెక్లెస్‌ను రికవరీ చేశారు. అనంతరం బాధితురాలికి అందించడంతో.. కన్నీటి పర్యంతమై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా క్రైం పార్టీ సిబ్బంది సేవలను అభినందిస్తూ.. ఈ శరన్నవరాత్రుల బందోబస్తు నిర్వహిస్తున్న క్రైం టీమ్‌లు, బందోబస్త్ సిబ్బంది మరింత అప్రమత్తంతో విధులు నిర్వహించాలని ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశించారు. ఈ సందర్భంగా భక్తులు, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## కోడిపందాల స్థావరాలపై దాడి.. 9 మంది అరెస్ట్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే అమ్మవారిపాళెం గ్రామ అటవీ ప్రాంతంలో కోడిపందాల స్థావరాలపై మంగళవారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. ఈ దాడుల్లో కోడిపందాలు ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 7 వేల నగదు, 9 సెల్‌ఫోన్‌లు, 4 కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ హనీఫ్ మాట్లాడుతూ.. దసరా పండుగను పురస్కరించుకొని గ్రామా ల్లో జరుగుతున్న కోడి పందాలు, పేకాటలపై గట్టి నిఘా ఉంచామని, అసాంఘిక కార్యక్రమాలు ఏదైనా జరుగుతుంటే సమాచారం ఇవ్వాలని కోరారు. దాడుల్లో సిబ్బంది షరీఫ్, సురేష్, రాజారెడ్డి పాల్గొన్నారు.

# బోధనలో మేటి.. నిబద్ధతలో ఘనాపాటి !

## ఉత్తమ ఉపాధ్యాయుడు సుధాకర్

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బోధనలో మేటిగా, నిబద్ధతలో ఘనాపాటిగా, క్రమశిక్షణకు మారు పేరుగా సాగుతున్న ఆత్మకూరు మండలం మురుగుళ్ళ ఉన్నతపాఠశాల ఉపాధ్యాయుడు పార్లపల్లి సుధాకరరావును ఓ సంస్థ గుర్తించి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికచేసుకొని అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డు అందించారు. ఇందుకూరు ప్రభాకర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారు ప్రతిఏటా జిల్లాలో స్వయంగా ఉపాధ్యాయుల వివరాలు సేకరించి ప్రభుత్వం గుర్తించకుండా ఉత్తమ బోధన కలిగిన ఉపాధ్యాయులును గుర్తించి ఎంపికచేసి వారికి తమ సంస్థ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయఅవార్డులు బహూకరిస్తుంది. ఈదపా కూడా అదే కోవలో ఆత్మకూరు మండలం మురుగుళ్ళ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ నిబద్ధతగా చిత్తశుద్ధిగా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన గావిస్తున్న పార్లపల్లి సుధాకరరావును, ఆయన సేవలను గుర్తించింది. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపిక చేశారు. ఈనెల 5వ తేదీన అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అనుబంధ ఎస్ఎస్ఏలో పనిచేస్తున్న ఏపీసీ ఉషారాణి చేతుల మీదుగా ఈ అవార్డును సుధాకరరావుకు అందజేశారు. ట్రస్ట్ నిర్వాహకులు బద్దెపూడి శ్రీనయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక అవార్డుల మహోత్సవ కార్యక్రమంలో సుధాకరరావు ఏపిసి చేతుల మీదుగా అవార్డును స్వీకరించారు. శాలువాతో సన్మానించి అవార్డును బహూకరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆత్మకూరు ప్రాంత యుటిఎఫ్ వివిధస్థాయి నాయకులు శివకుమార్, హెచ్.హరికృష్ణ, ఎం.గంగాధరం, పార్లపల్లి నాగరాజారావు తదితరులు సుధాకరరావు-రాధిక దంపతులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సుధాకరరావు ప్రసంగిస్తూ.. వృత్తిపట్ల గౌరవం, చిత్తశుద్ధి, అంకితభావం కలిగ విద్యార్థులకు నాణ్యమైన బోధన గావించేవారికి తప్పకుండా సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ఇందుకూరు ప్రభాకర్‌రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ లాంటి సంస్థలు, ప్రభుత్వాలు గుర్తించి అవార్డులు, ప్రశంశలతో ప్రోత్సహిస్తుంటాయన్నారు. తనకు లభించిన ఈ అవార్డు ఎంతో ప్రోత్సాహంతోపాటు మరింత బాధ్యతను పెంచిందని, తాను నిర్వహించే బాధ్యతలను మరింత శ్రద్ధాశక్తులతో నిర్వహిస్తానని పేర్కొన్నారు. జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన పార్లపల్లి సుధాకరరావును సాటి ఉపాధ్యాయులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు అభినందించి భవిష్యత్తులో రాష్ట్రస్థాయి అవార్డు సాధించాలని ఆకాంక్షించారు.





# సరస్వతీ అలంకారంలో కన్యకాపరమేశ్వరి అమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి కోదండరామస్వామి ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి శరన్నవరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ చైర్మెన్, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, కార్యదర్శి పొన్నూరు హజరత్తయ్య, కోశాధికారి దేవతి సుధాకర్‌రావు, సంయుక్త కార్యదర్శి గార్లపాటి సురేష్ బాబు, ఉత్సవకమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి రోజుకొక అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ మేళతాళాలు, భాజాభజంత్రీలతో ఉత్సవాలు నిర్వహిస్తూ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ప్రతిరోజూ ఒక్కో అలంకారంతో పూజలు నిర్వహిస్తున్నారు. ఆరవరోజైన మంగళవారం సరస్వతి అలంకారంతో అమ్మవారిని పూజించగా, ఉభయకర్తలుగా తన్నీరు శ్రీనివాసులు, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, చీమకుర్తి రమణయ్య, ఒమ్మిన మస్తానయ్య, తన్నీరు లక్ష్మణగుప్తా, దేవరశెట్టి నాగరాజా, మోహన్‌రావు, మురారిశెట్టి సుబ్రహ్మణ్యం, కొల్లా కృష్ణయ్య, తుమ్మలపెంట రమేష్‌బాబు, సురేష్‌బాబు, మెంటాప్రభాకర్, గుర్రం దశయ్య, తన్నీరు కొండయ్య, గ్రంధే చలమయ్య, రాచపూటి ప్రసాద్, కొలిశెట్టి పోలయ్య, వాయుగుండ్ల శంకరరావు, దేవరశెట్టి మహేష్‌లు వ్యవహరించారు. ఆలయకమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొని అమ్మవారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# మహిమలూరు, ఆరవేడుల్లో 'పొలం పిలుస్తోంది'






**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మహిమలూరు, ఆరవేడు గ్రామాల్లో మంగళవారం వ్యవసాయాధికారులు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జిల్లా వ్యవసాయాధికారిణి పుట్టా సత్యవాణి ప్రసంగిస్తూ.. రైతులు ప్రతి మంగళ, బుధవారాల్లో నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన శాఖల ద్వారా అందిస్తున్న పథకాల వివరాలతోపాటు రైతులకు పంటలసాంకేతిక సలహాలందించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. జిల్లా వ్యవసాయ కార్యాలయం ఏడిఏ నర్శోజి మాట్లాడుతూ.. ప్రస్తుత రబీ సీజన్‌లో అనువైన వరి విత్తనాల రకాలు, అనువైన కాలం, సాగు యాజమాన్య పద్ధతులు వివరించారు. ఆత్మకూరు ఏడిఏ వి.దేవసేనమ్మ మాట్లాడుతూ.. యూరియా ప్రాముఖ్యత, ప్రకృతి వ్యవసాయం, వరిలో ఎరువుల యాజమాన్యం, ఖర్చులు తగ్గించుకునే విధానాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖాధికారి పి.రాజశేఖర్ ఉద్యాన వన శాఖ ద్వారా అందిస్తున్న వివిద పథకాలు, రాయితీలు గురించి వివరించారు. మండలవ్యవసాయాధికారి పి.కిషోర్‌బాబు మాట్లాడుతూ.. వ్యవసాయశాఖ ద్వారా అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఇ-పంటనమోదు, సిసిఆర్‌సి కార్డులు గురించి వివరించారు.

కార్యక్రమంలో మహిమలూరు సర్పంచ్ పి.చంద్ర శేఖర్, ఆరవేడు సర్పంచ్ ఎస్.ప్రసాద్‌రెడ్డి, రైతులు, విఏఏ షేక్ యస్థాని, ఎంపియివో షేక్ నవాజ్, ఏపిసిఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రకృతివ్యవసాయంలో భాగంగా జీవామృతం తయారుచేసి ప్రదర్శించి రైతులకు వివరించారు.

# మహా ధనలక్ష్మీదేవి అలంకారంలో శ్రీ జ్వాలాముఖి అమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఉత్తర బలిజ వీధిలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారు ఆలయంలో ఈనెల 3వ తేదీ నుండి శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు తదితర కార్యక్రమాలను రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆరవ రోజైన మంగళవారం శ్రీ జ్వాలాముఖి అమ్మవారిని శ్రీ మహా ధనలక్ష్మిదేవి అలంకారంతో ప్రత్యేకంగా పూజించారు. భాజా భజంత్రీలు, బాణాసంచాలతో ఉత్సవాలు నిర్వహించారు. ఉభయ కర్తలుగా సుసర్ల నాగరాజు- సునందలక్ష్మి, చలంచర్ల శ్రీనివాసులు-సునీత, కొలగాని అమ్మణ్ణమ్మలు వ్యవ హరించారు. ఉభయ కర్తల ఇంటి నుండి భాజా భజం త్రీలు, బాణాసంచాల కోలాహలంతో ఉభయాన్ని ఆలయానికి తీసుకొచ్చారు. భక్తులు అధికంగా పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తెలుగునాడు విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ఆవిర్భావం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సోమవారం డివిజన్ స్థాయి తెలుగునాడు విద్యుత్ ఉద్యోగుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలుగునాడు ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆత్మకూరు డివిజన్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తెలుగునాడు విద్యుత్ ఉద్యోగుల సంఘ డివిజన్ కార్యదర్శిగా కె.వి.ఈశ్వరప్రసాద్, అధ్యక్షుడుగా ఎస్.వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎం.కొండయ్య, డివిజన్ సలహాదారుగా కె.సుబ్బారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డివిజన్ నూతన కార్యదర్శి కె.వి.ఈశ్వరప్రసాద్ మాట్లాడుతూ.. ఆత్మకూరు డివిజన్‌పరిధిలోని అందరి సహకారంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి, హక్కుల పరిరక్షణకు తనవంతుగా శ్రద్ధతో కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకంతో కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎన్ఏవి ప్రసాద్, స్థానిక విద్యుత్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి అవగాహనా కార్యక్రమం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నైపుణ్యాభివృద్ధి అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2024 పీఎం ఇంటర్న్‌షిప్ పథకాన్ని ప్రారంభించనట్లుగా ప్రకటించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబర్3 నుండి 13వ తేదీ వరకు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాలకు చెందిన 5 మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. సమగ్ర శిక్షణ, స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో టైమ్స్‌ప్రో లెర్నింగ్ లిమిటెడ్ తరపున వీసీ కార్తీక్, వీసీ శ్రీనులు ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఒకేషనల్ ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు, రిటైల్ క్యాషియర్ సబ్జెక్టు గురించి ఎంపికైన విద్యార్థులు యుగంధర్, వశీం, ఇర్ఫాన్, బాలాజీ, దివ్యసాయిలకు వివరించారు. రానున్న ఐదేళ్ళలో దేశంలో స్టాక్ 500 కంపెనీలతో కోటి మంది యువతకు ఇంటర్‌షిప్ అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## మస్టర్ పాయింట్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఒకటి, రెండు, మూడు, నాలుగు డివిజన్లో పారిశుద్ధ్య కార్మికులు పనులు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అలాగే ఆ డివిజన్లో మాస్టరు వేయు ఇన్స్పెక్టర్లు కొంతమంది పారిశుద్ధ్య కార్మికులు రాకపోయినప్పటికీ గతంలో వారిని వచ్చినట్టుగా చూపించి వారి జీవితములో కొంత నగదు లావాదేవుల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకున్నాయని విమర్శ కావలి పట్టణంలో చోటు చేసుకుంది. ఈ విషయాన్ని గ్రహించిన కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు కావలి రెండో, మూడో డివిజన్లోని మస్టర్ల పాయింట్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డివిజన్లో పనిచేయుచున్న ఇన్స్పెక్టర్లకు లకు తగిన సూచనలు సలహాలు చేశారు. అనంతరం మాస్టర్ అటెండెన్స్ తనిఖీ చేసి రాని వారి గురించి ఆరా తీశారు.. అలాగే స్టోరేజ్ పాయింట్లను చెక్ చేసి అనంతరం తుమ్మలపెంట రోడ్ల గల ట్రాన్సెట్ పాయింట్లను చెక్ చేసి అక్కడ నుండి చెత్తను దంపు డంపింగ్ యార్డ్లుకు తరలించుటకు శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. కావలి పట్టణము క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఈ ప్రక్షాళన జరుగుతుందని కమిషనర్ తెలిపారు.

## కాకుపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది




**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్:** నెల్లూరు రూరల్ మండలంలోని కాకుపల్లి, మాదరాజు గూడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.పి.మధుసూదన్ మాట్లాడుతూ... రబీ సీజనులో వరిలో వచ్చే తెగుళ్లను గురించి వాటి నివారణ చర్యలను గురించి రైతులకు వివరించారు. తదుపరి నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.శ్రీనివాసులుమాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అందించే పథకాలోని పి ఎం కిసాన్ 18 వ విడత నగదు జమ కాని రైతులు ఉన్నట్లయితే స్థానిక రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి ఈ కేవైసి చేయించుకోవాలని తెలియజేసినారు మండల వ్యవసాయాధికారి ఎస్.వి నాగమోహన్ మాట్లాడుతూ... భూసార పరీక్షల యొక్క ప్రాముఖ్య తను తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు అభిలాష్, ధర్మ తేజ, కెనరా బ్యాంకు ఫ్ ఎల్ సి కోఆర్డినేటర్ రవి శంకర్, మార్కెటింగ్ సూపర్వైజర్ సుధాకర్ రావు,స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.ద

## నటరాజ అలంకారంలో కన్యకా పరమేశ్వరి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** :మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని శ్రీకృష్ణ మందిరంలో జరుగుతున్న దసరా ఉత్సవాల్లో భాగంగా మంగళ వారం నటరాజ అలంకారంలో కన్యకా పరమేశ్వరి దర్శనమిచ్చారు అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు రాజా వెంకట స్వామి కుమారులు రాజా సుబ్బారావు రాజా హజరత్ అయ్యా సరళ కుమారులు కొప్పవరపు మధుసూదన్‌రావులు అందజేశారు ఈ సందర్భంగా పూజారి అమ్మవారిని అలంకరిం చారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణల్లో అమ్మవార్లు



**ఉదయగిరి మేజర్ న్యూస్ :**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయగిరి పట్టణంలోని పార్వతీపరమేశ్వ రాలయం, శ్రీసంతాన లక్ష్మిదేవి ఆలయాల్లో అమ్మవారు మహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ఆనీలోశర్మ. ప్రసాద్ శర్మ లు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

# నేడు సీఎం చంద్రబాబు నాయుడుతో బిఎంఆర్ భేటీ.

### పలు విషయాలపై చర్చించనున్నట్లు సమాచారం.



**కావలి మేజర్ న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త రాజకీయాల్లో ప్రజలకు సేవ చేసే మనస్తత్వం కలిగిన నాయకుడు ఎంతోమందికి అప న్న హస్తం అందించిన మాజీ రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు వైసీపీలో నుండి టిడిపిలోకి చేరారు. అనంతరం టిడిపి కార్యక్రమాల్లో అధికారికంగా పాల్గొనక పోయినప్పటికీ పార్టీలో రానున్న రాజ్యసభ ఎన్నికల్లో రాజ్యసభ సభ్యునిగా తమకు పదవిని రిజర్వ్ చేసుకున్న విషయం అందరికీ తెలిసినదే, రాజకీయాల్లో సౌమ్యునిగా పేరుందిన బిఎంఆర్ మరలా తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ప్రజలకు తన అభిమానులకు తెలియడంతో వారు ఎంతో సంతోషంతో ఉత్సవంతో ఉన్నట్లు సమాచారం. ఎప్పుడూ బి.ఎం.ర్ పార్టీలో రాజ్యసభ సభ్యునిగా చంద్రబాబు నాయుడు ప్రకటిస్తారని ఆయన అభిమానులు నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రంలో ఎదురు చూస్తున్నారు. కావలి పట్టణమే కాకుండా నియోజకవర్గంలో ప్రజలకు ఎంతో సహాయక, సహకారాలు అందించినట్లు కూడా తెలిసిన దే. "సూర్య" ప్రతినిధితో చర వాణిలో బిఎంఆర్ తో మాట్లా డుతూ, నేడు రాష్ట్ర ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయు డుతో కొన్ని విషయాల మీద ప్రత్యేక భేటీ కానున్నట్లు తెలిపా రు. అలాగే వైసీపీలో రాజ్యసభ సభ్యునిగా రాజీనామా చేసిన అనంతరం తెలుగుదేశం పార్టీలో చేరాని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి నారా లోకేష్ చంద్రబాబు నాయుడుని కలవడం జరిగిందని త్వరలోనే శుభవార్త అందుతుందని తెలిపారు.

## కేజీబీవీలో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి



**నెల్లూరు మేజర్ న్యూస్ (విద్య) :** జిల్లాలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలో ఖాళీగా ఉన్న 14 బోధనేతర సిబ్బంది పోస్టులను ఔట్సోర్సింగ్ ప్రతిపాదికన 2024 - 25 విద్యా సంవత్సరానికి అర్హులైన, ఆసక్తి కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ వరకు స్వీకరించబడునని సమగ్ర శిక్ష సొసైటీ అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఉషారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత మండల విద్యాశాఖ అధికారియాలయంలో ఆఫ్లైన్ ద్వారా అందజేయవలసిందిగా ఆమె తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టైప్-3 కేజీబీవీలో 14 పోస్టులకు గాను అసిస్టెంట్ కుక్-9, డే అండ్ నైట్ వాచ్మెన్ ఉమెన్-2, స్కావెంజర్-2,, స్వీపర్-1, ఖాళీలు భర్తీ చేయనున్నారని ఆమె తెలిపారు. ఓసి అభ్యర్థులకు 42 సంవత్సరములు, టెక్స్ సర్వీస్ ఉమెన్ కి 45 సంవత్సరములు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ కి47 సంవత్సరములు వయస్సు అర్హత కలిగి ఉండాలని, అసిస్టెంట్ కుక్, స్కావెంజర్, స్లీపర్ కి విద్యా అర్హత ప్రాధాన్యం లేదని, డే అండ్ నైట్ వాచ్ మెన్ ఏడవ తరగతి పాస్ అయి ఉండవలెనని, అన్ని పోస్టులకు లోకల్ అభ్యర్థులు అర్హులు వారు లోకల్ మండలంలోని అప్లై చేసుకొనవలెననీ, నమూనా దరఖాస్తులను మండల విద్యాశాఖాధి కార్యాలయం నుండి పొందగలరని ఆమె సూచించారు.

## ఇతర రాష్ట్రాల పురసేవల అధ్యయనంలో నెల్లూరు కమిషనర్






**నెల్లూరు కార్పొరేషన్ (మేజర్ న్యూస్):** దేశంలోని ఇతర రాష్ట్రాల్లో సమర్థవంతంగా నిర్వహిస్తున్న పురపాలక సేవలను అధ్యయనం చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించుటకు గాను నివేదిక అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిషనర్ల బృందంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఎమ్. సూర్యతేజ ఐ.ఏ.ఎస్., పాల్గొన్నారు. "బెస్ట్ ప్రాక్టీసెస్ ఆధర్ స్టేట్స్" కార్యక్రమంలో భాగంగా సోమవారం నుంచి జరుగుతున్న ఈ అధ్యయన బృందంలో సభ్యునిగా ఆయన తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని ఆదర్శ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను సందర్శించనున్నారు. ఆయా పట్టణ, పురపాలికలలో తాగునీటి సరఫరా, వ్యర్థాల సేకరణ, రోడ్లు, డ్రైను కాలువలు, భూగర్భ డ్రైనజీ,మరుగుదొడ్లు, ప్లానుల మంజూరు,ఇతర మౌళిక సదుపాయాల నిర్వహణలతో పాటు పన్నుల వసూళ్ళ విధానాలను 5 రోజుల పాటు అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించనున్నారు.



## నరసింహస్వామి కొండపై విజయలక్ష్మి అలంకారంలో అమ్మవారు దర్శనం

**నెల్లూరు రూరల్, మేజర్ న్యూస్:** నెల్లూరు రూరల్ మండలం నరసింహకొండ పై వేంచేసియున్న వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు దసరా దేవీ నవరాత్రుల సందర్భంగా మంగళవారం నాడు ముందుగా ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో ఆదిలక్ష్మి అమ్మవారికి అబిషేకం , శ్రీ సూక్త హెూమం అనంతరం ఆదిలక్ష్మి అమ్మవారు భక్తులకు విజయలక్ష్మి అలంకారం లో దర్శనం ఇచ్చారు . ఉభయకర్తలు గా నెల్లూరు వాస్తవ్యులు చెన్నూరు వెంకటేశ్వర రెడ్డి,లక్ష్మి వ్యవహరించగా ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి వేమూరి గోపి పర్యవేక్షించగా అర్చకులు కృష్ణమాచార్యులు మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాల నమోదును ఆకస్మికంగా తనిఖీ..

### సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ



**వరికుంటపాడు మేజర్ న్యూస్. :** ఖరీఫ్ సీజన్లో ఇ పంట పొలాల నమోదు ప్రక్రియలో భాగంగా వరికుంటపాడు మండల పరిధిలోని గువ్వాడి పరిధిలో ఉన్న పంట పొలాలను ఆకస్మికంగా సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ తనిఖీ నిర్వహించారు. ఖరీఫ్ సీజన్లో పంట నమోదు చేసుకున్న రైతుల జాబితాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ పసుపులేటి హేమంత్ కుమార్, ఉదయగిరి మండల వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్, గువ్వాడి గ్రామ రెవెన్యూ అధికారి ప్రసాద్ రావు, అంతోని బాబు, వ్యవసాయ సహాయకులు హరినాథ్, ఆదిత్య,సర్వేయర్ రేణుక,రైతులు పాల్గొన్నారు.

## పంటల సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి.




**ఉదయగిరి మేజర్ న్యూస్.** : పంటల సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయాధికారి ఆంజనేయులనాయక్ పేర్కొన్నారు. మంగళవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమంలో భాగంగా మండలంలోని శకునాలపల్లి, కృష్ణంపల్లి రైతుసేవా కేంద్రాల్లో రైతులతో సమావేశం నిర్వహించి పంటల సాగులో పాటించాల్సిన సస్యరక్షణ చర్యలు, తెగుళ్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత లను వివరించారు. అనంతరం క్షేత్రస్థాయిలో సాగులో ఉన్న పంటలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఏఏ చల్లా పూజిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ వైసీపీ, అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ఎన్‌డిఏ

## క్లీన్ బౌల్డ్‌తో వైసిపి, సూపర్ సిక్స్‌తో ఎన్‌డిఏ.

**నవరత్నాలు అని చెప్పి ప్రజలకు నకిలీ రత్నాలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి.**

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి**



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలోని రామ్మూర్తి నగర్‌లో మంగళవారము ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి ప్రదేష్ గా మార్చాలని ఎన్డీఏ కూటమి పనిచేస్తుందని, జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి మాట్లాడుతూ మీ హయాంలో మీరు ఒక స్టిక్కర్ సీఎంగా ఇంటి గోడల మీద మాత్రమే మీరు మిగిలిపోయారని, ఆంధ్రప్రదేశ్ విసిరిన బంతి కి వైసిపి పార్టీ క్లీన్ బౌల్డ్ అయిందని, ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్నవని ఏనాడైనా గాల్లో కాకుండా నేలమీద ఎన్నడైనా తిరిగావా అని ఆయన ప్రశ్నించారు. నెయ్యిలో కల్తీ జరిగింది అని చెప్తే భగవంతునితో రాజకీయాలు చేస్తున్నారు అని చెప్తున్నారు. గతంలో సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టినవెంటనే అరెస్ట్ చేసిన ప్రభుత్వం మీ ప్రభుత్వం కాద అని, ప్రతిపక్ష హెూదా ఇచ్చేది కోర్టు కాదని ప్రజలని ఆయన గుర్తు చేశారు. కేజీ నెయ్యి 1000 రూపాయలు తక్కువ రాకుండా ఉంటే 319 రూపాయలకి కేజీ నెయ్యి ఎలా టెండర్ ఫిక్స్ చేశారన్నారు . ప్రభుత్వ ఖజానా నుంచి ఒక్క రూపాయి కూడా టీటీడీకి రాదని ఇంకా టీటీడీ నుంచే కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధికి వెళ్తాయని ఆయన గుర్తు చేశారు. ఏ విధంగా రాష్ట్ర ప్రజలను ఇబ్బంది పెట్టారో, రాష్ట్రాన్ని అన్యాయం చేశారో రాంగోపాల్ వర్మ జగన్మోహన్ రెడ్డి మీద ఒక సినిమా తీస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో దువ్వాడ శ్రీనివాస్ మాధురి తిరుమల మాడవీధుల్లో ఫోటోషూట్ పై ఆయన మండిపడ్డారు వెంటనే వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. మక్కా కి వెళ్లి, లేదా వాటికన్ వెళ్లి మీరు ఇటువంటి చేష్టాలు చేస్తే మక్కీలు విరగగొడతారని వారిని ఉద్దేశించి అన్నారు . మా దేవాలయాల అన్న, మా హిందూ సాంప్రదాయాలన్నా, అంత అవహేళన మీకు అని ఆయన మండిపడ్డారు. భవిష్యత్తులో ఎవరైనా మా సాంప్రదాయాలను గాని, అవహేళన చేస్తే అలిపిరి దాటిన తర్వాత మా దెబ్బ ఎలా ఉంటుందో రుచి చూపిస్తాం అన్నారు.ఎందుకంటే అలిపిరి వరకు ఆ ఏడుకొండల స్వామి వారి పరిధిలో ఉంటుందని న్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ చెల్లిస్తున్నామని ఆయన అన్నారు. ఏనాడైనా నువ్వు ఐదు సంవత్సరాలలో దంపతులతో వచ్చి ఆ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించావా ? అని అడిగారు. నీ హయాంలో ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చారని , మీరూ ప్రవేశపెట్టిన లిక్కర్ పాలసీలో కేవలం 600 కోట్లు మాత్రమే డిజిటల్ ట్రాన్సాక్షన్ జరిగిందని లక్ష కోట్లు క్యాష్ ట్రాన్సాక్షన్స్ చేశారని, రాబోయే రోజుల్లో కచ్చితంగా విచారణ చేపిస్తామని ప్రజల ధనాన్ని వృధా చేసిన వాళ్ళు ఎవరిని వదిలేది లేదని ఆయన హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ ని అన్ని విధాలుగా ఆదుకోవాలని మోడీ గారు సహాయం చేస్తున్నారని, జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు అని చెప్పి ప్రజలకు నకిలీ రత్నాలు ఇచ్చారని అన్నారు. మా ఎన్డీఏ కూటమిలో బూతులు మంత్రులు లేరని, రాబోయే 5 సంవత్సరాల్లో మేము చేసే అభివృద్ధిని మౌనంగా చూడండని, మంత్రులకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వలేని ముఖ్యమంత్రి వి నువ్వు అని మా పాలన గురించి నువ్వా మాట్లాడేది అని అన్నారు, మా అభివృద్ధిని చూసి మీకు బాధ వేస్తే జలాసిల్ త్రాగండి అని సలహా ఇచ్చారు. ప్రజలు చైతన్యవంతులయ్యారని ఈసారి మీరు ప్రజల్లోకి వస్తే తరుముకునే రోజులు వస్తాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యరబోలు రాజేష్, జిల్లా కార్యదర్శి చిలక ప్రవీణ్ కుమార్, ఓబీసీ జోనల్ ఇన్చార్జి ముక్కు రాధాకృష్ణ గౌడ్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గిరి కుమార్ గౌడ్, స్టేట్ లీగల్ సెల్ నెంబర్ దాసరి రాజేంద్రప్రసాద్, స్టోన్హౌస్పేట మండలాధ్యక్షుడు నారాయణ, బిజెపి నాయకులు రత్నం నాయుడు, గాదంశెట్టి సురేష్ బాబు ,తిరువీధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## వానోస్తే నగరం జలమయం

**గాంధీ బొమ్మ సెంటర్ నీటి మునక**

**చినుకు పడితే చిత్తడే**

**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరానికి గుండెకాయ లాంటి ప్రాంతం వ్యాపార కేంద్రం గాంధీ బొమ్మ సెంటర్ అలాంటి ఈ సెంటర్ లో వర్షం కురిస్తే చాలు నీటిలో చీకుకో పోతుంది... నగరం రోడ్డు కీ ఇరువైపులా ఉన్న కాలువలను ఆక్రమించి పలు నిర్మాణాలు చేయడం తో వర్ష పు నీరు పోయో దానికి విలు లేకుండా పోయింది... ప్రజలు మోకాలు లోతు నీటి లో నడవల్సి వస్తుంది..డ్రైనేజీ లు పొంగి ప్రవహిస్తూ దుర్గాందాని వెదజల్లుతున్నాయి... వెరసిట్రాంక్ రోడ్డు ప్రాంతం నీటిలోచిక్కు కుంటుంది.. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాలువ ల పై ఆక్రమణలు తొలగించాలి.

## మాజీ మంత్రులను కలిసిన మాలేపాటి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి మాజీ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మల్లేపాటి సుబ్బానాయుడు మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు ,పల్లె రఘునాథ్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు ప్రస్తుతం రాజకీయాల గురించి అలాగే కావలి నియోజకవర్గం పరిస్థితుల గురించి చర్చించుకోవడం జరిగింది.



## చాముండేశ్వరి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు..

**పొదలకూరు మేజర్ న్యూస్ :** చాముండేశ్వరి దేవాలయం లో దేవి శరన్నవ రాత్రి ఉత్స వాలలో భాగంగా మంగళ వారం ఉదయాన గణపతి పూజ అనంతరం అమ్మవారికి అష్టోత్తరం సహస్రనా మార్చనలతో అభిషేకం నిర్వహించారు రాత్రికి మహిళల చేత సామూహిక కుంకుమార్చన అనంతరం భజన కార్యక్రమం మరియు తళియ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారుఈ కార్యక్రమానికి ఉభయకర్తలగా కొండా నీలిమ-సుబ్బరామిరెడ్డి దంపతులు వ్యవహరించారు.

## మహాలక్ష్మీగా వింధ్యపరమేశ్వరి అమ్మవారు



**వింజమూరు మేజర్ న్యూస్ :** శరన్నవ రాత్రు లలో బాగంగా వింజమూరు కొండ వద్ద వెలసివున్న శ్రీ వింధ్య పరమేశ్వరి అమ్మవారు ఈ రోజు మహాలక్ష్మీ గా భక్తులకు దర్శనం ఇచ్చారు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారు భక్తులకు దర్శనమి చ్చారు తదనంతరం అమ్మ వారి తీర్థప్రసా దాల భక్తులకు అందజేశారు తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా ఆ లాశ్రీనివాసులు వ్యవహరించారు.

## ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలసిన ఆర్టీసీ డియం



**కావలి మేజర్ న్యూస్:** కావలికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆర్డీఓ ఎం. సన్నీ వంశీకృష్ణను ఎపియస్ ఆర్టీసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డియం శ్రీనివాసులు మాట్లాడుతూ, గ్రూపు వన్ టాపర్ కావలి ఆర్డీఓ గా కావలి డివిజన్ కు రావడం ప్రజల అదృష్టం అని, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలు విజయవంతానికి తమ డిపో కార్మికులు రవాణా విషయంలో తమ శక్తి మేరా కృషి చేసి, వోటింగ్ యంత్రాలు, విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను సకాలంలో గమ్యాలకు చేర్చి ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారని వివరించారు. ఆర్డీఓను కలసిన వారిలో ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి. రవిప్రకాష్ లు ఉన్నారు.

## త్వరలో వైసిపి పార్టీని వీడనున్న మన్నెమాల.



**మరి వారి పయనం జనసేననా... టిడిపి నా... అభిమానులు ఉత్కంఠంతో ఎదురుచూపులు.**

**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రోజురోజుకి రాజకీయాలు మలుపు తిరుగుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కావలి నియోజకవర్గం లో రామిరెడ్డిని రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని గెలిపించడంలో ప్రముఖ పాత్ర వహించిన మన్యమాల సుకుమార్ రెడ్డి ప్రస్తుతం రామిరెడ్డి పై తిరుగుబాటు బావుటా ఎగరవేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో విభేదించిన మన్నెమాల అధిష్టానం ఎన్ని రాజీ ప్రయత్నాలు చేసినప్పటికీ అవి సఫలం కాలేదన్న విషయం అందరికీ తెలిసినదే ,అయితే కావలి నియోజక వర్గం అవినీతి మయమై లో కూరుకుపోయిందని వైసిపి నాయకులు కావలి నియోజకవర్గాన్ని దోచుకోవడం దాచుకోవడంలో ప్రధాన పాత్ర వహించిన ఆ ఇద్దరు నాయకుల మధ్య నగదు లావాదేవులో మరి ఏ ఇతర కారణాల ద్వారా వారి మధ్య దూరం పెరిగి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్న పరిస్థితులు కూడా ఉన్నాయి ఇటీవల కాలంలో మన్నెమాల సుకుమార్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ, ఒక కేసు విషయమై నామీద లేనిపోని అబద్దాలతో నింద వేశారని పత్రికాముఖంగా తెలిపారు. నేనంటే ఏమిటో కావలి నియోజకవర్గం ప్రజలకు తెలుసని త్వరలోనే నా రాజకీయ భవిష్యత్తును ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం కొంతమంది పాత్రికేయుల అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ప్రస్తుతం నేను వైసీపీలో ఉన్నానని దసరా తర్వాత నా రాజకీయ భవిష్యత్తు గురించి తెలుపుతానని వివరించారు మరి త్వరలో రానున్న దసరాకు మన్నెమాల సుకుమార్ రెడ్డి పయనం ఎలా ఉంటుందోనని కావలి నియోజకవర్గ ప్రజలు ఆయన అభిమానులు జనసేన లేక తెలుగుదేశం పార్టీ నా... ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు.

## ఆర్డీఓ ను మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా రెడ్ క్రాస్ ప్రతినిధులు



**నెల్లూరు సిటీ మేజర్ న్యూస్ :** బుద్ధిమాంద్యం ఉన్న పిల్లల తల్లితండ్రులకు జిల్లా రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న మా గుంట సుబ్బరామరెడ్డి మానసిక వికలాంగుల కేంద్రం ఒక వరమని రెడ్ క్రాస్ జిల్లా రెడ్ క్రాస్ పాలకమండలి సభ్యులు మరియు మానసిక వికలాంగుల కేంద్రం భాద్యులు దాసరి రాజేంద్రప్రసాద్ ఆర్డీఓ వంశీకృష్ణకు తెలిపారు . సోమవారం వారు ఆర్డీఓను మర్యాదపూర్వకంగా కలసి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, తమ కేంద్రంలో బుద్ధిమాంద్యం, శారీరక వైకల్యం ఉన్న చిన్నారులకు ఉచితంగా ఫిజియోథెరపీ,స్పీచ్ థెరపీ,ఆక్యుపేషనల్ థెరపీ,బిహేవియరల్ థెరపీ, సెన్సార్ ఇంటిగ్రేషన్ థెరపీ తదితర వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తకేంద్రం, కాన్సర్ ఆసుపత్రి తదితర 15 ప్రాజెక్టులను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కావలి శాఖ చైర్మన్ మరియు రాష్ట్ర పాలకమండలి సభ్యులు డాకారపు రవిప్రకాష్, స్పాస్టిక్ సెంటర్ ఫిజియోథెరపీ వైద్యులు నవీన్ పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చొరవతో

# సిమెంట్ రోడ్లు మంజూరు

### దేవర వెంకటేశ్వర్లు



**సీతారాంపురం మేజర్ న్యూస్** : ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చొరవతో సీతారామపురం పంచాయతీకి 18 సిమెంట్ రోడ్లు మంజూరయ్యాయని సీతారామపురం పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మండల మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ దేవర వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ సుమారు ఒక కోటి 8 లక్షల వ్యయంతో సీతారామపురం పంచాయతీలో ముఖ్యంగా రజకాలనీ, తోట కాలనీ, పడమట వీధి, నారాయణపేట, వివి కొటాల్, బెస్త కాలనీ,లలో సిమెంట్ రోడ్లు మంజూరయ్యాయని, మండలంలోని 14 పంచాయతీలలో సుమారు రెండు కోట్ల 37 లక్షల నిధులతో మంజూరు అని వీటిని త్వరలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి తీరని కలగా ఉన్న సిమెంట్ రోడ్ల నిర్మాణాలను కాకర్ల సురేష్ నిజం చేశారని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఈ ప్రాంతాల్లో కాకర్ల సురేష్ పర్యటిస్తున్నప్పుడు ఈ బురదమయమైన రోడ్లను చూసి చెల్లించి పోయారని, ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి ఆరు నెలల్లోనే ఈ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు మంజూరు చేస్తానని వాగ్దానం చేసి, ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని తెలిపారు. మరో రెండు సంవత్సరాలలో సీతారాంపురం పంచాయ తీలో మట్టి రోడ్లు లేకుండా అన్ని సిమెంట్ రోడ్లు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పంచాయతీ లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, సమ్మర్ స్టోరేజ్ బ్యాంకు నిర్మాణానికి సంబంధించి ఎస్టిమేషన్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని పోయామని దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామపురం పంచాయతీ సర్పం చ్ కొండవీటి కంటి భాగ్యమ్మ ఆధ్వర్యంలో త్వరలో సీతారాంపురం లో మంచినీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్టే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు మంజూరు చేయించినందుకు పంచాయతీ ప్రజలు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు, పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవర వెంకటేశ్వర్లు, సర్పంచ్ కొడవటి కంటే భాగ్యమ్మకు ధన్యవాదాలు తెలిపారు.



### నూతనంగా మంజూరయినా

## సీసీ రోడ్డు ప్రదేశాలను పరిశీలిస్తున్న

### డి.ఇ మాణికుమార్

**సీతారామపురం మేజర్ న్యూస్:** మండలంలోని 14 పంచాయతీలలో సుమారు రెండు కోట్ల 37 లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్లను మంగళవారం నాడు డి ఈ మణికుమార్ , ఏఇ తిరుమలయ్య, పరిశీలించారు.సీతారాంపురం మండలం లో మట్టి రోడ్లు లేకుండా అన్ని సిమెంట్ రోడ్లు ఉండే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఏ ఈ తిరుమలయ్య తెలిపారు. ఈ మంజూరయిన పనులన్నీ త్వరలో శాసన సభ్యుల ద్వారా శంకుస్థాపన చేపిచ్చి పనులను ప్రారంభిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎ.ఇ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయని అలంకారంలో మానసా దేవి



**వరికుంటపాడు మేజర్ న్యూస్** : పెళ్లి కానీ యువతి యువకులు మానసా దేవి అమ్మ వారిని దర్శించుకుని మొక్కుకుంటే పెళ్లయి పోతుందని ఆ ప్రాంతంలో నమ్మకం అంతేకా కుండా మానసా దేవిని పూజిస్తే అన్ని ఆటం కాలు పోతాయని భక్తుల ప్రగాడ నమ్మకం వరికుంటపాడు మండల పరిధిలోని తూర్పు రొంపిదొడ్ల గ్రామంలో చల్లా వంశస్థుల ఆధ్వర్యంలో నిర్మించినటువంటి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజు మానసా దేవి అమ్మవారిని కాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి కుంకుమార్చన, సహస్ర దీపాలంకరణ, మహా నైవేద్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అదేవిధంగా వరికుంటపాడు లోని శ్రీ నాగర్పమ్మ ఆలయంలో అమ్మవారిని లక్ష్మీదేవి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

# చేజర్ల మండల సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా

**చేజర్ల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరగవలసిన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో విజయలలిత తెలిపారు. వివరాలలోకి వెళితే... చేజర్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం అక్టోబర్ 8వ తారీకు మంగళవారం ఉదయం 11 గంటలకని సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం పంపడం జరిగిందని. కానీ అదే రోజు ఆ సమయానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ వారి వీడియో కాన్ఫరెన్స్ ఉండడంతో 11 గంటలకు జరపవలసిన సర్వసభ్య సమావేశం 12 గంటల 30 నిమిషాలకు మొదలైంది. కానీ అప్పటికే మండలంలోని మొత్తం పదిమంది ఎంపీటీసీలకు గాను ఆరుగురు ఎంపీటీసీలు హాజరై వారిలో ముగ్గురు ఎంపీటీసీలు(తూర్పు కంభంపాడు, పుట్టుపల్లి, పాడేరు) సీనియర్ అసిస్టెంట్ సమక్షంలో అటెండెన్స్ రిజిస్టర్ లో సంతకాలు చేసి సర్వసభ్య సమావేశం లేటు అవుతుందని కారణంతో ఆ ముగ్గురు ఎంపిటిసిలు అక్కడి నుంచి వెళ్ళిపోయినట్లు సమాచారం. సర్వసభ్య సమావేశం మొదలయ్యే సమయానికి సమావేశ హాల్ నందు ముగ్గురు ఎంపీటీసీలు( చేజర్ల, నాగుల వెల్లటూరు, తూర్పు పల్లి) మాత్రమే హాజరై ఉన్నారు. సర్వసభ్య సమావేశంలో మొదట చేజర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని చేజర్ల మరియు చిత్తలూరు పీహెచ్సీలకు సంబంధించిన డాక్టర్లు గిరీష్, జ్యోతిల మరణించినట్లు వారికి నివాళీగా రెండు నిమిషాలు మౌనం



పాటించవలసిందిగా సమావేశ మందిరంలోని సభ్యులను కోరడం జరిగింది అనంతరం సమావేశానికి హాజరైన వారిలో వావిలేరు గ్రామ సర్పంచ్ కనీసం నాలుగురు ఎంపీటీసీలు లేని యెడల సర్వసభ్య సమావేశం జరపరాదు అంటూ సమావేశానికి ఎటువంటి సంబంధం లేని అధికార పార్టీ టిడిపి కార్యకర్తలతో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో విజయ లలితపై కోపోద్రిక్తులై గట్టి గట్టిగ మాట్లాడుతూ నిలదీశారు. అలా వారు మాట్లాడడంతో ఎంపీడీవో విజయ లలిత మాట్లాడుతూ ఇద్దరు లేదా ముగ్గురు ఎంపీటీసీ లతో సర్వసభ్య సమావేశం జరపడానికి తావు లేదని కానీ మొత్తం ఆరు మంది ఎంపీటీసీలు హాజరై రిజిస్టర్ లో సంతకం చేసి ఉన్నారని తెలిపినప్పటికీ అధికార టిడిపి కార్యకర్తలు ఆమెతో వాగ్వాదానికి దిగినట్లు అదే సమయానికి మరో( ఏడవ) ఎంపీటీసీ(నెర్నూరు) అక్కడికి వచ్చినప్పటికీ సమయానికి రాలేదు కనుక ఆ ఎంపీటీసీని పరిగణలోకి తీసుకోకూడదని ఎంపీడీవో తో వారించినట్లు అదే విషయమై జిల్లా ఉన్నత స్థాయి అధికారి జడ్పీ సీఈఓ కు ఎంపీడీవో విజయ లలిత ఫోన్ చేయగా వేరే కాల్ లో మాట్లాడుతున్నారని రావడంతో సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు సమాచారం.

## ఉపాధి హామీ పనులు అందరికీ కల్పించండి..

### మండల పార్టీ అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు

**వరికుంటపాడు మేజర్ న్యూస్** : మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పని కనిపించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చంద్ర మధుసూదన్ రావు అన్నారు. మంగళవారం స్త్రీశక్తి భవనంలో ఉపాధి హామీ పథకం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్ లు సమన్వయం చేసుకొని కూలీలందరికీ పని దినాలు కల్పించాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి ఆల్సత్వం ప్రదర్శించకుండా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని



వచ్చేలా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రావుల నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, ఏపీవో ఆజాద్ ఖాన్, నాయకులు పేరా సుధాకర్, గుర్రం గోపి, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




## పొదలకూరు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు షార్ శాస్త్రవేత్తల ప్రశంస.

**పొదలకూరు మేజర్ న్యూస్** : అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా గత నెలలో నిర్వహించిన స్పేస్ క్విజ్ లో మండల స్థాయిలో ప్రథమ మరియు తృతీయ స్థానాలు సాధించిన ఎనిమిదో తరగతి విద్యార్థి కే .వెంకటేశ్వర్లు మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థి ఏ.సంతోష్ లను, వారికి మార్గ దర్శకత్వం వహించిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ఏ.విసుధాకర్ ను ఈరోజు నెల్లూరులోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమంలో ప్రశంసా పత్రాలు అందజేసి, సన్మానించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కే.సనత్‌కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా స్థాయిలో పాఠశాలకు గుర్తింపు రావటం పట్ల విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. శ్రీహరికోట షార్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాలు అందుకున్నట్లు సైన్స్ ఉపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలలో షార్ మేనేజర్ శేషారెడ్డి, నారాయణ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్, డిఎస్ఓ కరుణాకర్ రెడ్డి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అలంకారంలో శ్రీనాగారపమ్మ



**వరికుంటపాడు మేజర్ న్యూస్** : వరికుంటపాడులో నాగర్పమ్మ ఆల యంలో విజయదశమి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు మంగళవారం మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అర్చకులు చే భక్తులు ఉదయం నుంచి కుంకుమార్చన, మహా నైవేద్యం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాల ను భక్తులకు పంచిపెట్టారు. ఆలయాన్ని పలు రకాల పుష్పాలతో విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు.

### ఎమ్మెల్యే ఆదేశాల మేరకు

# ముళ్ళ చెట్ల తొలగింపు

**బోగోలు మేజర్ న్యూస్:** బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామం నుండి కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం కు పోవు రోడ్డు మార్గన ఇరువైపుల దట్టమైన ముళ్ళ చెట్లు ఉండటంతో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు మండల టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పిన్నిబోయిన సుధాకర్ యాదవ్ మంగళవారం జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దట్టమైన ముళ్ల చెట్లను తొలగించారు. అదేవిధంగా రోడ్డుపై ఉన్న గుంతలను మరమ్మత్తులు చేపడతామని తెలిపారు. ప్రయాణికులు శ్రీవారి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యేకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



## శ్రీ మహాలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చిన ఏకవీర దేవి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సురావారిపల్లి సమీపంలో వెలసియున్న స్వరాభి గో సంరక్షణ శాలల్లో శ్రీ మహాలక్ష్మి దేవి గా భక్తులకు దర్శనమిచ్చారు. ఏకవీర సేవ ఫౌండేషన్ వ్యవస్థాపకులుప్రతాప్ స్వామి ఆధ్వర్యంలో సురభి గో సంరక్షణశాలలో అంగరంగ వైభవంగా అమ్మవారు గోశాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. తదుపరి భక్తులచే దర్బార్ సేవ, కుంకుమ అర్చనలు ఘనంగా నిర్వహించారు. భక్తి పాటలు కచేరి, చివరగా భక్తులకి తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకవీర సేవ ఫౌండేషన్ కార్య నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఘ్నేశ్వర సుబ్రహ్మణ్యం స్వామి అవతారంలో అమ్మవారు దర్శనం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బహుదూర్ పేట రాతిపనివారివీధిలో వెలసియున్న శ్రీకరిమారియమ్మ దేవి దేవస్థానంలో 6 రోజు శ్రీమాత విగ్నేశ్వర సుబ్రమణ్యం స్వామి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమించారు. ఈ కార్యక్రమంలో అలయ పూజారి. యం సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి దేవి అవతారంలో గ్రామ దేవత



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** స్థానిక గ్రామ దేవత శ్రీ బంగారం ఆలయం, డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరి ఆలయం, స్కంద పుష్కర్ణి వద్ద వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయం, డిఎం పురం పంచాయతీ పాత దేరాకండిగా గ్రామం వద్ద వెలిసిన నేనేరమ్మ ఆలయంలో, రాజ బంధువుల వీధిలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం ఆలయాల్లో అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల వద్ద మహాలక్ష్మి దేవి అవతారంలో ప్రత్యేకంగా అలంకరించినారు. బంగారం ఆలయం వద్ద మధ్యాహ్నం చాణిక్య హెూటల్ వారిచే భక్తులందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, ప్రసాద్, చంద్రశేఖర్ పిళ్ళై, మంజునాథ్ వర్మ, ప్రభు జగదీష్, బాలు స్వామి, ఆనంద్ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



**సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు:** పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అబిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకుడు పిళ్ళారి దుర్గాప్రసాద్



**- రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ప్రజా సేవకుడు. సంఘ సంస్కరణ కర్త పిళ్ళారి దుర్గాప్రసాద్ నాలుగోవ వర్ధంతి సందర్భంగా మంగళవారం బజారు వీధి పిళ్ళారి ఫౌండేషన్ కార్యాలయంలో అన్న సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యదర్శి కోలా ఆనంద్. సుఖబ్రహ్మఆశ్రమం మేనేజర్ ఈశ్వర్ స్వామి. పట్టణ ప్రముఖులు, పిల్లారి ఫౌండేషన్ చైర్మన్ అమరావతి. టోనీ. నేతాజీ. ఫౌండేషన్ డైరెక్టర్ మురళి. కమిటీ మెంబర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ పిళ్ళారి దుర్గాప్రసాద్ ఎన్నో స్కూల్‌లకు ఎన్నో గుడిలకు బీరువాలు, పుస్తకాలు, అందించారు. ఆయన లేని లోటు ఆయన చేసిన సేవలను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని తెలిపారు. దుర్గాప్రసాద్ అంతరం ఆయన ఫౌండేషన్ తన వారసురాలైన అమరావతి నడపడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. కార్యకర్తలు. ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాతగా దర్శనమిచ్చినచౌడేశ్వరి దేవి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చదల గ్రామంలో శ్రీ సప్తమాతృక సమేత శ్రీ చౌడేశ్వరి దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అమ్మవారికి శ్రీ దుర్గా దేవి అలంకరణ నిర్వహించారు. అమ్మవారి ఆలయాన్ని కర్ణాటక నుంచి తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన హెూమ గుండాల వద్ద అమ్మవారి ప్రీతి కోసం ఋత్వికులు వివిధ హెూమాలను నిర్వహించారు. లోక రక్షణ కోసం అమ్మలగన్న అమ్మ ఆదిపరాశక్తి ముగ్గురమ్మల మూలపుటమ్మ కడు పెద్దమ్మ మాయమ్మ మహాతల్లి జగన్మాత జగజ్జనని లోకమాత లోకదాయని స్వరూపంగా శ్రీ దుర్గా మాత అవతరించి అసురులను సంహరించిందని, నిత్యం శ్రీ దుర్గా మాత పూజ, శ్రీ దుర్గా స్తోత్రం, శ్రీ లలితా సహస్రనామ పారాయణం ప్రతి ఒక్కరూ పాటించాలని అర్చక స్వాములు వివరించారు.ఆలయ కార్యనివాహకులు వేణుగోపాల్ రెడ్డి ఉషశ్రీ దంపతులు, వారి కుటుంబ సభ్యులు హెూమ పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు .ఈరోజు సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా రాక్ స్టార్ ఈవెంట్స్ చంద్రగిరి 'డి'విన్నర్స్ రాజు, కావ్య వారిచే గొప్ప డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ వి ఆర్ ట్రస్ట్ కార్యదర్శి శివ కుమార్ రెడ్డి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ముగిసిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు...




**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** బహుమతి ప్రధానోత్సవం లో తెలుగుదేశం యువ నాయకులు లితెదేపా రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయస్థాయి కి ఎన్నిక అయినా అండర్ 14 మరియు 17 బాల బాలికలకు బహుమతులు అందజేసారు. మధ్యప్రదేశ్లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో మెరుగ్గా రానిచ్చి ఆంధ్రప్రదేశ్‌కి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చాంపియన్షిప్ సాధించిన మొదటి స్థానం రెండవ స్థానం పొందిన జిల్లాలకు ట్రోఫీలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా అండర్ 14 అండర్ 17 స్కూల్ గేమ్ సెక్రెటరీ ఎస్ బాబు, తిరుపతి జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు ఎప్పటికీ అప్పుడు సంబంధిత యాప్‌లో నమోదు చేయాలి : డాక్టర్ వి. చైతన్య



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి,ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు అందించే ఆరోగ్య సేవల పనితీరు మెరుగుపరచు కోవాలని వైద్యాధికారి చైతన్య సూచనతో కూడిన హెచ్చరిక చేశారు. మంగళవారం దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలవారీ నిర్వహించే ఆశా డే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, వారికిపలు సూచనలు చేశారు. ప్రధానంగా మనం ప్రజలకు అందించే హెల్త్ పారామీటర్స్ పర్సంటేజీ తక్కువ స్థాయిలోకి ఉండకుండా,అందరూ చేస్తున్న ఆరోగ్య సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని వెల్లడించారు. అదేవిధంగా మాతా శిశు సంరక్షణ సేవల విషయంలో ప్రభుత్వం ప్రధాన దృష్టి పెడుతుందని,ఏ ఆరోగ్య కార్యకర్త అయిన వారి పనితీరులో లోపం కనిపిస్తే అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముందుగానే హెచ్చరించారు. పిహెచ్‌సి లో పనిచేసే సిబ్బందితోపాటు, క్షేత్రస్థాయిలో పనిచేసే ఆరోగ్య సిబ్బంది కూడా పని వేళలు పాటిస్తూ, యూనిఫాం ధరించి పని చేయాలని, నిర్లక్ష్యం వహించి అలసత్వంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు. రెండవ శనివారం,సెలవు దినమైన సచివాలయ ఏఎన్ఎంలు, విధిగా వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలకు "మాత శిశు సంరక్షణ " అనే అంశంపై ప్రతిభ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ వైద్యురాలు చంద్రకళ, సి హెచ్ ఓ సంపూర్ణమ్మ, హెల్త్ విజిటర్ మైధిలి, ఎంఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంతాన లక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన మల్లాలమ్మ



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని మేలు మాయి రోడ్డు నందు వెలసియుండు శ్రీశ్రీశ్రీ మలాలమ్మ దేవస్థానం నందు దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మంగళవారం అభిషేకం అలంకరణలతో సంతాన లక్ష్మి అవతారంతో దర్శనమిచ్చారు. అనంతరం అమ్మవారికి పూజలు జరిపి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించి మధ్యాహ్నం అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మేదర సంఘం సభ్యులు ప్రతి ఏటా ఈ ఆలయంలో ఆనవాయితీగాఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో చంద్రప్ప, శ్రీనివాసులు, రామచంద్ర, వెంకటరమణ, మునుస్వామి, నరసింహ, పిచ్చికి మల్లేష్,బసవరాజు,శ్రీకాంత్,మహిళలు భక్తులు మేదర సంఘ

## మహాలక్ష్మి దేవి అవతారం



**ఏర్పేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిందేపల్లి శ్రీ పార్వతీ సమేత శ్రీ సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో 6 రోజు లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆ ప్రాంత ప్రజలందరూ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపార్వతి సిద్దేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త గిరిధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు పార్వతి దేవి వివిధ రూపాలలో భక్తులను అనుగ్రహిస్తున్నారు. కావున భక్తులు ఈ నవరాత్రి ఉత్సవాల్లో విశేషంగా భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందవలసినదిగా కోరారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా ఆరిమాని గంగమ్మ



**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలం లోని ఆరిమాకుల పల్లి గ్రామంలో వెలసిన అరిమానిగంగమ్మ దసరా ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణలో భక్తులకు దర్శన ఇచ్చారు. అభిషేకం కార్యక్రమానికి ఉభయ దారులుగా సులోచనమ్మ గంగన్న శెట్టి, కోనేటం పేట తమిళనాడు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ అర్చకులు వెంకటాచలపతి, అప్పి స్వామి బృందం ప్రాతఃకాలార్చన హారతి అభిషేకం, హెూమం, మహా మంగళహారతి ఇచ్చి, భక్తులకు దర్శనమిచ్చి తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారికి వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పుష్ప యాగం నిర్వహించారు. మధ్యాహ్నం మోహన్ నాయుడు రోహిత్ సుధీర్ కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు శ్రీ గాయత్రి దేవి అలంకరణ గ్రామోత్సవము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హిమాచలపతి రెడ్డి, జలంధర్ నాయుడు, వెంకటరమణ, సిద్దయ్య శెట్టి, ముని రెడ్డి, హేమాద్రి యాదవ్ స్థానికులు జగన్నాథ నాయుడు సుబ్రమణ్య నాయుడు, దేవాలయ సిబ్బంది, తయ్యూరు పాయ కట్టు 18 గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలిరెడ్డిపాలెంలో పొలం పిలుస్తుంది



**వాకాడు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు వ్యవసాయ శాఖ అధికారిని దీప తెలిపారు. మండలంలోని బాలిరెడ్డిపాలెం, మొలగనూరు పంచాయతీలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు దీప మాట్లాడుతూ విత్తన శుద్ధి వలన కలుగు ప్రయోజనాలు, సీజన్‌లో నారుమడి, బీజామృతంతో విత్తన శుద్ధి, ఎరువుల వలన కలుగు ప్రయోజనాలు గురించి వివరించారు. పశువులు గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధులు నివారణ, మత్స్యకార, పథకాలు, రాయితీలు గురించి పశుసంవర్ధక శాఖ సిబ్బంది రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమణమ్మ, వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రిపుర భైరవీ దేవి అలంకరణలో దుర్గామాత



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాయల చెరువు కట్ట సమీపంలో వెలసియున్న శ్రీ శక్తి పీఠంలో మంగళవారం శ్రీ త్రిపురభైరవీ దేవి అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వర నంద మహాభారతి స్వామి పర్యవేక్షణలో పీఠాధిస్వరి రమ్యానంద భారతి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారికి శ్రీ త్రిపురబైరవీ దేవి గా తీర్చిదిద్దారు. అనంతరం ముత్తైదువులు సుహాసిని పూజ, పూజ్య శ్రీ మాతాజీ వారి దర్శనములు, మంత్రోపదేశములు, పూజ్య శ్రీ మాతాజీ వారి కరకములములచే భక్తులకు ప్రసాదాలను పంచిపెట్టారు. మాతాజీ అమ్మవారికి పుష్ప పూజలు గావించి, దుర్బారు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ శక్తి పీఠం ఆలయ నిర్మాణ కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు జాబితా పక్కాగా సిద్ధం చేయాలి

## -- కలెక్టర్ ఆనంద్ --




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో త్వరలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు జరగనున్నందున, రెవిన్యూ ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కృషి చేసి ఓటరు జాబితా తయారు చేయాలని కలెక్టర్ ఆనంద్ కోరారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్ నుండి రెవెన్యూ ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు, మ్యూటేషన్లు, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, ఉపాధిహామీ పనిదినాల పెంపు, పాఠశాలల్లో మన బడి – మన భవిష్యత్తు అభివృద్ధి పనుల పూర్తి, హౌసింగ్, ఈనెల 14 నుండి మొదలయ్యే పల్లె పండుగ కార్యక్రమాలు మొదలైన అంశాలపై సబ్‌కలెక్టర్లు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడీవోలు, తహాశీల్దార్లతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూలో ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ల మంజూరు, మ్యూటేషన్ ట్రాన్సాక్షన్లపై తహాశీల్దార్లు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను ఎటువంటి కారణాలు లేకుండా తిరస్కరణ చేయవద్దన్నారు. అర్జీలు రీఓపెన్ కాకుండా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని సూచించారు. త్వరలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు జరగనున్నందున రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సమిష్టిగా కృషి చేసి స్థానిక ఆయకట్టు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. అదేవిధంగా ఎక్సైజ్ షాపుల మంజూరు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు రెండు రోజులు మాత్రమే ఉన్నందున, చివరలో రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని, ఆయా ఎక్సైజ్ స్టేషన్‌ల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధిని సమీక్షిస్తూ, ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ పేరుతో అభివృద్ధి పనులు ప్రారంభమవుతాయన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన పనులకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్, టెక్నికల్ శాంక్షన్, ఆయా పనులను అప్లోడ్ చేయటం వంటి కార్యక్రమాలు పూర్తి చేసి సంసిద్ధంగా ఉండాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజల సమక్షంలో పండుగ వాతావరణంలో పనులను ప్రారంభించాలన్నారు. అదేవిధంగా ఆయా పనుల వివరాలను గ్రామాల్లో ప్రత్యేక బోర్డుల ద్వారా ప్రదర్శించాలన్నారు. అలాగే ఇప్పటికే చేసిన పనులను ఈ కార్యక్రమంలో తిరిగి చేసినట్టుగా చూపితే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు. అలాగే నరేగా పనుల్లో ప్లాంటేషన్ ఫిట్టింగ్, ఫామ్ పాండ్స్ పూర్తి చేయుటకు మట్టి పనుల్లో లేబర్ కాంపోండ్ అంటే పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ద్వారా అంగన్వాడీలు, పాఠశాలల్లో మంచినీటి వసతి ఏర్పాటుకు నిధులు మంజూరైనందున ఆయా పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. మనబడి మన భవిష్యత్తు కింద చేపట్టిన పనులను వేగవంతం చేయాలన్నారు. మిగులు నిధులు ఉన్నప్పటికీ పనులు పూర్తిచేయని మండలాల నుండి అవసరమైన ఇతర మండలాలకు నిధులను బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ఆయా మండలాల విద్యాశాఖ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా హౌసింగ్‌లో స్టేజ్ కన్వర్షన్ల పై దృష్టి పెట్టాలని, కంప్లీషన్ దశలో ఉన్న ఇళ్లపై శ్రద్ధ పెట్టి పూర్తి చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్సులో డిఆర్వో లవన్న, జడ్పి ఇంచార్జి సీఈవో మోహన్‌రావు, డీఎంఅండ్‌హెచ్‌వో పెంచలయ్య, డీఈవో రామారావు, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, పంచాయతీరాజ్ ఎస్ఈ అశోక్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
రిపోర్టర్స్ కావలెను



తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరులలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1,
LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు.
సెల్: 9000 118811

## పొదలకూరులో 'పొలం పిలుస్తుంది'




**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని కనుపర్తి ,చెన్నారెడ్డి పల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ, ఉద్యాన అధికారులు నిర్వహించారు. ప్యాక్ హౌస్ ల యొక్క ఉపయోగం, రాయితీ వివరాలను రైతులకు వెల్లడించారు. అలాగే పచ్చిరొట్ట, ఎరువుల ఆవశ్యకత, ప్రస్తుత వాతావరణానికి అనువైన పంటల గురించి రాయితీ విత్తనాల గురించి వ్యవసాయ అధికారులు తెలిపారు. అలాగే ఏఆర్ఎస్ శాస్త్రవేత్తలు వరి, మినుము, పెసర పంటలను ఆశించే ముఖ్యమైన వ్యాధులు, తెగుళ్ల నివారణ చర్యలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఎం.సుబ్బారెడ్డి, జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ మారుతీదేవి, మండల వ్యవసాయ అధికారి వాసు, ఉద్యాన అధికారి ఆనంద్, ఏవో మధురిమ, ఏఆర్ఎస్ సైంటిస్ట్ హసీనా భాను, పట్టు పరిశ్రమ టీఏబి మస్తానయ్య, వీఆర్ఏలు రత్నమ్మ, ఎస్కే షఫీ పాల్గొన్నారు.

## అబ్దుల్ అజీజ్‌ను సన్మానించిన కిలారి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మెన్‌గా నియమితులైన నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ను ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. అజీజ్‌ను సుబ్రహ్మణ్యంనాయుడు శాలువా, పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షుడుగా వ్యవహరిస్తూ.. నాలుగు నెలల క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసిన అబ్దుల్ అజీజ్‌ను పార్టీ అధిష్టానం తగిన గుర్తింపు ఇచ్చిందని సుబ్రహ్మణ్యం నాయుడు పేర్కొంటూ.. ఆయనకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో అజీజ్ మరెన్నో ఉన్నత పదవులు పొందాలని సుబ్రహ్మణ్యం నాయుడు ఆకాంక్షించారు.

## శ్రీ రాజరాజేశ్వరి అలంకారంలో అన్నపూర్ణాదేవి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీఅన్నపూర్ణాసమేత కాశీ విశ్వేశ్వరాలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవి అమ్మవారికి శ్రీ రాజరాజేశ్వరి అలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అర్చకులు సంతోష్ కుమార్‌స్వామి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు విరివిగా హాజరై అమ్మవారిని, స్వామివారిని సందర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఆర్డీవో పావనిని సన్మానించిన తెలుగు మహిళ పులిమి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన భూమిరెడ్డి పావనిని రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఆర్డీవోను శాలువ, పుష్పగుచ్ఛంలతో సన్మానించిన శైలజారెడ్డి ఆత్మకూరుకు ఆర్డీవోగా నియమితులు కావడం సంతోషదాయకమని, ప్రత్యేకంగా అభినందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రప్రథమంగా ఆర్డీవో బాధ్యతలు స్వీకరించిన పావని ఆత్మకూరు డివిజన్‌లో రెవిన్యూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోగలదని ఆమె పేర్కొన్నారు. ఆర్డీవో విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని కూడా శైలజారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట కాలువల్లో పూడికతీతకు చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు చెరువు 3వనెంబర్‌తూము క్రింద పంటకాలువల్లో పూడికతీతకు చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణప్రసాద్ కోరారు. ఆయన తమ సంఘ ప్రతినిధులు, రైతులతో కలిసి స్తానిక ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరు వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. 3వ నెంబర్ తూము కింద శ్రీకాశీనాయనాశ్రమం వద్ద తూర్పు అనకాలువ, మిట్టకాలువ, దక్షిణ కాలువల కింద దాదాపు 3 వేల ఎకరాల ఆయకట్టు ఉందన్నారు. మూడేళ్ళ క్రితం కాలువల్లో పూడికలు తీసినా ఈకాలువల్లో తీయలేదని ప్రసాద్ పేర్కొన్నారు. ప్రస్థుతం ఈకాలువలు పూడికతో నిండుకొని పొలాలకు నీరు చేరే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు. రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వెంటనే ఈకాలువల్లో పూడికతీతకు చర్యలు తీసుకోవాలని ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో ఆత్మకూరు మండల కమిటీ ప్రతినిధులు దోర్నాదుల నరశింహారెడ్డి, క్రాంతికుమార్‌రెడ్డి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.